5న జేఎన్‌టీయూలో జాబ్‌మేళా

మోతీనగర్: తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, జేఎన్‌టీయూ సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 5న వర్సిటీ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. నాగసుజాత ప్రకటనలో తెలిపారు. బీటెక్, ఎంబీఏ, ఫార్మసీ గ్రాడ్యుయేట్లు ఈ జాబ్ మేళాకు హాజరు కావచ్చునని తెలిపారు. 2020 నుంచి 2026 బ్యాచ్‌లకు చెందిన వారికి, కొత్తగా పట్ట భద్రులైన వారికి చక్కని వేదికగా పేర్కొన్నారు.

డిసెంబర్ 5న మెగా జాబ్ మేళా



● పోస్టర్ ఆవిష్కరించిన వైస్ వీసీ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ – కేపీహెచ్‌బీ

నిరుద్యోగ యువతకు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో డిసెంబర్ 5న జేఎన్‌టీయూ హైదరాబాద్ ప్రాంగణంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (TTPOA), జేఎన్‌టీయూ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'మెగా జాబ్ మేళా–2026' పోస్టర్‌ను సోమవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. 2020 నుంచి 2026 వరకు బీటెక్, ఎంబీఏ, ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హులని నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ కంపెనీలు, రిక్రూటర్లతో నేరుగా అనుసంధానం కల్పించి యువతకు ఉద్యోగ అవకాశాలు అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూఐసీసీ డైరెక్టర్ డాక్టర్ కె. అనిత షీలా, టీపీపీఓఏ అధ్యక్షుడు డాక్టర్ జయరామ్, జేఎన్‌టీయూహెచ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె. నాగ సుజాత, ఓర్వాంటా కెరీర్ క్రాఫ్ట్ సీఈఓ నితిన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో జాబ్‌మేళా 5న

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ, తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీటీపీఓఏ) ఆధ్వర్యంలో డిసెంబరు 5న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు వీసీ డాక్టర్ టి.కిషన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గోడపత్రికను ఆవిష్కరించారు. 2020-2026 ఇంజినీరింగ్, ఎంబీఏ, ఫార్మసీ పూర్తిచేసిన విద్యార్థులు పాల్గొనవచ్చు. వర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ అనితశీలా, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె.నాగసుజాత, టీటీపీఓఏ అధ్యక్షుడు డాక్టర్ జయరామ్, ఓర్వాంట కెరీర్ క్రాఫ్ట్ సీఈవో నితిన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.